తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
22 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 159
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మూసీ పునరుజ్జీవం నుంచి
# వెనక్కి తగ్గం

- ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం
- నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి
- చెరువులను కాపాడితేనే భావితరాలకు మేలు
- ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు

మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ -మిగతా 3 లో



# ఇది మీ ప్రభుత్వం.

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తరంగాలు హైదరాబాద్,

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను -మిగతా 3 లో




## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

### స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

హైదరాబాద్,

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి -మిగతా 3 లో

## అదానీతో అనుబంధం
# దేశానికే అవమానం



- అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు
- భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు
- అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం
- మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి
- తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు?
- తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి
- తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు
- అందులో మీ భడే భాయ్ వాటాఎంత ?
- మీ అదానీ భాయ్ వాటా ఎంత?
- మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

తరంగాలు హైదరాబాద్,

అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు -మిగతా 3 లో



## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

-సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి
-ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీతరంగాలు

లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో -మిగతా 3 లో



## పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి

- పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది
- లంచాలకు మరిగితే అంతే సంగతులు
- ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
- పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్

తరంగాలు హైదరాబాద్,

పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస -మిగతా 3 లో



## డిసెంబర్ 9 నుంచి శాసనసభ సమావేశాలు

### పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని -మిగతా 3 లో

## గౌతమ్ ఆదానికి
# అరెస్ట్ వారెంట్

### లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు

- మరో వివాదంలో ఆదానీ గ్రూపు
- ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు
- భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు



తరంగాలు న్యూయార్క్,

ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ -మిగతా 3 లో


# 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

హైదరాబాద్,తరంగాలు

మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## టెట్‌కు 2.75 లక్షల దరఖాస్తులు

–దరఖాస్తుల సవరణకు నేడే ఆఖరు





హైదరాబాద్‌తరంగాలు

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు సంబంధించి దరఖాస్తు స్వీకరణ గడువు బుధవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్–1కు 94,335 మంది, పేపర్–2కు 1,81,438 మంది కలిపి మొత్తం 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి దరఖాస్తుల సవరణకు శుక్రవారం వరకు గడువున్నదని తెలిపారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే 7032901383/9000756178 నెంబర్లను సంప్రదించాలి.

## ముమ్మరంగా సమగ్ర కుటుంబ సర్వే

– ములుగు, జనగాం జిల్లాల్లో వంద శాతం పూర్తి



హైదరాబాద్‌తరంగాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. జనగాం, ములుగు జిల్లాల్లో గురువారం నాటికి వంద శాతం సర్వే పూర్తయింది. నల్లగొండ జిల్లా 99.7 శాతం పూర్తిచేసుకుని వంద శాతం లక్షానికి చేరువలో ఉంది. కామారెడ్డి, మంచిర్యాల, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, పెద్దపల్లి, కొమరంభీం ఆసీఫాబాద్, నారాయణ్ పేట్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే పూర్తయింది. హన్మకొండ (75.7 శాతం), మెడ్చెల్ మల్కాజ్‌గిరి (71.2 శాతం) మినహా మిగతా జిల్లాల్లో 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రం కొంత మందకొడిగా సాగుతోంది. గురువారం నాటికి ఇక్కడ0.60 శాతం సర్వే పూర్తయింది.

# పంచాయతీ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ !

పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రభుతం సుముఖం!!



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ సర్పంచ్ లకు గుడ్ న్యూస్ చెప్పనున్నారు. త్వరలోనే పంచాయతీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ పంచాయతీలకు సంబంధించి 750 కోట్ల రూపాయల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన 1,200 కోట్లకు పైగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇటీవల కాలంలో బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్ లు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ధర్నాలు చేసిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను దశల వారీగా క్లియర్ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమయింది. నిధులతో జరిగిన పనులపై ఆరా తీసే పనిలో సరకార్ పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ లో ఉన్న బిల్లుల వివరాలను ఇవ్వాలని కోరింది. పంచాయతీల వారీగా పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎప్పుడు పూర్తయ్యాయి? వంటి వివరాలను అందించాలని పంచాయతీరాజ్ శాఖ కలెక్టర్లను కోరింది. అయితే ఇప్పటి వరకూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో చేపట్టిన పనుల్లో 588 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ప్రాథమికంగా తేలింది. పంచాయతీ బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్ లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ ప్రభుత్వం ఈ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలను బలంగా పంపేందుకు ఈ బిల్లులను క్లియర్ చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదే జరిగితే సర్పంచ్ లు అందరూ హ్యాపీగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం అయింది. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగపడుతుందని భావిస్తుంది.

# వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్,తరంగాలు




తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఈ మేరకు తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీకి గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మూడు సార్లు వివిధ కారణాలతో గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడింది. మరోవైపు గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకు స్పదించని రేవంత్ సర్కార్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటుంది. గత డీఎస్సీలో కూడా ప్రభుత్వం ఇలాంటి వైఖరే అనుసరించింది. డీఎస్సీ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు నిరసనలు చేపట్టినా.. కనీసం పట్టించుకోకుండా మొండి వైఖరితో పరీక్షలు నిర్వహించింది. కనీసం గ్రూప్ 2 పోస్టుల పెంపు విషయంలో అయినా సర్కార్ కరుణిస్తుందేమోనని నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ తీరు ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

# మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?

–పలు దేశాల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ,తరంగాలు

పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో యుద్ధ మేఘాలు బలంగా కమ్ముకున్నాయి. ఇప్పటికే /ఉక్రెయిన్ %–% రష్యా, ఇజ్రాయెల్– ఇరాన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్నది. రెండు వైపులా ప్రాణ, ఆస్తి నష్టం విపరీతంగా జరిగింది. అయినా ఆయా దేశాలు వెనక్కి తగ్గడం లేదు. ఏ క్షణాన ఏ బాంబు వచ్చి తమపై పడుతుందోనని ఆయా దేశాల్లో సామాన్యులు భిక్కు భిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల కష్టాలు మాములుగా లేవు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఇలా మరణాల రేటు విపరీతంగా ఉంది. యుద్ధోన్మాదం కారణంగా ఆయా దేశాల్లో ఆహార నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఇక అగ్రదేశాలు కూడా ఇరువర్గాల పక్షాన నిలబడ్డాయి. రష్యాలి– ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై ఇప్పటికే ఏడాది దాటింది. చిన్న దేశమైన ఉక్రెయిన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా అమెరికా అందించిన మిస్సైళ్లను రష్యా పై ప్రయోగించింది. దీంతో రష్యాకు కలుక్కుమంది. వెంటనే తమ అణు విధానాన్ని మార్చుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో అప్రమత్తమైన అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా గనుక రంగంలోకి దిగితే ఇక నాటో దేశాల దళాలు కూడా ఈ యుద్ధంలో పాల్గొనే అవకాశం ఉంది. రష్యాకు గట్టి బుద్ధి చెప్పాలని అమెరికా కూడా భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇక హమాస్, ఇరాన్, ఇజ్రాయెల్ ల మధ్య ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్ లో విధ్వంసం కొనసాగుతున్నది. ఇప్పటికే హమాస్ నేతలను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ ఇక ఇరాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని భావిస్తున్నది. ఇజ్రాయెల్ దళాల దూకుడుకు ఇరాన్ అడ్డుకట్ట వేయలేకపోతున్నదనే వార్తలు బయటకు వస్తున్నాయి. ఏ క్షణమైన ఈ యుద్ధం మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడమే దీనికి కారణంగా కనిపిస్తున్నది.మరోవైపు ప్రపంచంలోని పలు దేశాల్లో పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికి వస్తే శత్రువు చుట్టు పక్కలా పాగా వేసేందుకు ప్రణాళిక లు వేస్తున్నాడు. ఇప్పటికే పలు మార్లు కవ్వింపు చర్యలకు దిగాడు. అటు పాకిస్థాన్‌తో కలిసి కుట్రలు చేస్తున్నట్టు సమాచారమందుతున్నది. అటు తైవాన్ పై దురాక్రమణకు సిద్ధమవుతున్నట్లుగా నే చైనా దళాలు పలు చర్యలు చేపట్టారు. మిలటరీ ఆపరేషన్లు, వైమానిక కవాతులు ఇటీవల నిర్వహించారు. భారత్ చుట్టూ ఉన్న సముద్ర జలాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలపై తమ అధిపత్యం కొనసాగాలని చైనా పాలకులు భావిస్తున్నారు.అందుకే సరిహద్దు వెంట కొన్ని కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో భారత్. కు ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త వాతావరణం ఎటు దారి తీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

# మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

(మొదటి తరువాయి)

పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి తరువాయి)

పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జి అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గౌతమ్ ఆదానికి అరెస్ట్ వారెంట్

(మొదటి తరువాయి)

అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

# డిసెంబర్ 9 నుంచి శాసనసభ సమావేశాలు

(మొదటి తరువాయి)

చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా



పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# ఇది మీ ప్రభుత్వం.

(మొదటి తరువాయి)

తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITI లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.ం

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి తరువాయి)

కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

(మొదటి తరువాయి)

చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి

(మొదటి తరువాయి)

కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు మంచి ఆదరణ

-వర్ధన్నపేటలో సభ్యత్వ నమోదును ప్రారంభించిన పార్టీ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)




**వర్ధన్నపేట,నవంబర్21(తరంగాలు):** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) అన్నారు.గురువారం వర్ధన్నపేట పట్టణంలో వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారని పూర్వ కార్యకర్తలు,నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, నవంబరు21 : (తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆడెపు ఆంజనేయులు మరణించారు. మరణవర్త తెలుసుకొని వారి కుటుంబానికి గురువారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ 5000 రూపాయలు తనవంతు ఆర్థిక సాయం శారజీపేట బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేచేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనరసయ్య గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, మండల సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్, మొరిగాడి ప్రభాకర్, దయ్యాల సమ్మన్న, కడారి బాలయ్య, సందపెల్లి రాంనర్సయ్య, కొత్తపెల్లి కిష్టయ్య,పుట్టల రమేష్, పుట్టల నరేష్,కళ్లెం రవి, పుట్టల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేతకానిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



**చెన్నూర్, నవంబర్ 21. (తరంగాలు):** నేతకాని మహర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఈనెల 23 శనివారం రోజున"నేతకానిల ఆత్మ గౌరవ సభ"విజయవంతం చేయాలని స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేతకాని యువజన రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి యువరాజు మాట్లాడుతూ.. ఈ సభకు ముఖ్య అతిథులుగా నేతకాని మాహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ రావడం జరుగుతుంది, ఈ యొక్క సభను విజయవంతం చేయాల్సిందిగా నేతకాని సమాజాన్ని కోరడం జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన నేతకానిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత నేతకానిలపైన ఉందని ప్రతి నేతకాని ఈ యొక్క సమావేశానికి తరలి రావాలని పేరుపేరునా కోరడం జరుగుతోంది, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సునార్కరి రాంబాబు, నస్పూర్ మండల అధ్యక్షులు దుర్గం శివరాం, జిల్లా నాయకులు దుర్గం లింగయ్య,దుర్గం లక్ష్మ, విద్యార్థి యువజన రాష్ట్ర నాయకులు జూమ్మిడి గోపాల్, చాపిడి విగ్నేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించుకోవాలి

-మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి.



**కేసముద్రం, నవంబర్ 21, (తరంగాలు)** జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి గారు హాజరై టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ టెస్ట్ కు మండలం లోని 12 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు హాజరై విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి పెనుగొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.యశ్వంత్ సాయి,ఐ.భరత్,ఎం.రణ సాత్విక్ లు,తెలుగు మీడియం విభాగం నుండి కల్వల ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.నందిని,ఏ.రక్షిత, బి.సింధు లు,రెసిడెన్షియల్ పాఠశాల విభాగం నుండి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కేసముద్రం విద్యార్థులు బి.వశిష్ఠ,బి.తేజస్విని, కె.దివ్య లు, ప్రయివేటు పాఠశాలల విభాగం నుండి శ్రీ వివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు సయ్యద్ అర్షియా, బి.ఓం సాయి,ఎస్. లోకేష్ లు ప్రథమ స్థానం సంపాదించి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం జరిగింది.అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ప్రారదోలాడానికి కృషి చేస్తున్నదని, టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచుకోవడానికి అవకాశం కలుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవహగన పెంపొందించుకొని ,భావిభారత శాస్త్రవేత్తలు గా మారాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హై స్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, మండల శాఖ గౌరవ అధ్యక్షులు గనే యాదగిరి, కోశాధికారి శ్రీ జి.మోహన కృష్ణ ,చెకుముకి జిల్లా కన్వీనర్ ఏ. సురేష్, మండల కన్వీనర్ ఎన్.నర్సింహ రాజు మండల ఉపాధ్యక్షులు బి.విజయ్ చందర్, వివిధ పాఠశాలలు ఉపాద్యాయులు ఆర్.యాకయ్య, బి.ఉమారాని, ఎం.శ్రీనివాస్, డి.విజయ్ చందర్,ఈ శ్రీనివాస్, టి.వినోద్ రాజు, జి.మురళి, జె.సోమయ్య, జి.శ్రీనివాస్,డి.రాధిక ,జె.భవాని లు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మెరుగుపడాలి



**తరంగాలు /నూగూరు వెంకటాపురం :-** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షన లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం లో పేర్కొన్నటువంటి విద్య హక్కును అందరికీ న్యాయమైన విద్యను అందించాలన్నారు.దేశం అభివృద్ధి జరగాలంటే దానికి పునాది పాఠశాల విద్య ,కాలేజీ విద్య,విశ్వ విద్యాలయ విద్య అనేది చారిత్రిక సత్యంఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకు ఇచ్చే ప్రాజెక్టుల పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కలిగిన చదువు చ ెప్పించడం మీద దృష్టి పెట్టలేకపోతున్నారని మండుపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య లేకపోవడం వల్లనే ప్రైవేటు కాన్వెంట్ స్కూళ్లలో పిల్లలను చదివించుకుంటున్నారని అన్నారు. పేద నిరుపేదలైన ఆదివాసుల పిల్లలు ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఊర్లోని ప్రభుత్వ బడి చదువుకు పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు. ఆలుబాక గ్రామపంచాయతీ ముత్తారం, కలిపాక గ్రామంలో మూడు నెలల నుండి టీచర్స్ లేక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు ఆటపాటలతో ఫలక బలపం పట్టాల్సిన వయసులో అడవుల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొంతమంది తరగతి గదుల్లో సమయపాలన పాటించట్లేదని, సమయానికి బడికి రావట్లేదని మండిపడ్డారు. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఎలా వస్తుందని వాపోయారు. కొన్ని ప్రభుత్వ బడి లో పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వట్లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా మెరుగైన ప్రభుత్వ బడుల విద్యా వ్యవస్థ కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపి, కుర్సం ముత్తయ్య ,మీడియం పెద్ద ముత్తయ్య, కుంజా సంతోష్ మడకం ప్రసాద్,మీడియం అర్జున్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-చింతకాని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్,చింతకాని మండలం పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు.కలెక్టర్, పాఠశాల లో తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు.పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం,సమస్యలు ఏమైనా ఉన్నాయా,పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి,ఏం అవ్వాలి అనుకుంటున్నారు.తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్,పిల్లలను అడిగి తెలుసుకున్నారు.డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్స్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు.పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు వారి ఆరోగ్యం,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని,పౌష్టికాహారం తీసుకోవాలని,జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ ఇచ్చామని,నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షణించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్లలకు కలెక్టర్ వివరించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, టీచర్లు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు





**-ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం**

**-పల్లెపల్లెకు ముదిరాజ్ జెండా**

**-ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా**

**వర్ధన్నపేట,నవంబర్21,(తరంగాలు):**
తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ఇల్లంద గ్రామ ముదిరాజులు ఘనంగా నిర్వహించారు.గురువారం తెలంగాణ ముదిరాజ్ మహా సభ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గాంధీ నగర్ లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండ ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్,జిల్లా యువత అధ్యక్షులు పోలు అమర్ చంద్ ముదిరాజ్,వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముదిరాజ్ లు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ ల ఆర్థికభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గోనెల అనురాధ ముదిరాజ్, ఇల్లంద ముదిరాజ్ కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి,కొండ ఉప్పలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి,ఉపాధ్యక్షులు మట్టేపెల్లి సుభాష్,కార్యదర్శి సంగినేని భీంరాజ్,డైరెక్టర్లు సుంకరి భిక్షపతి, భిక్షపతి,బొల్ల సదానందం,పిట్టల ప్రభాకర్,లెల్లెల రాజేందర్,పిట్టల రాజు,మాజీ అధ్యక్షులు సోడెం నాగయ్య,గుర్రపు ఉప్పలయ్య,కొండ కొమురయ్య, పరపతి సంఘం అధ్యక్షుడు పండుగ బాబు, కార్యదర్శి సాంబయ్య,బొమ్మెర స్వామి,పైడి, అంబటి ఎల్లస్వామి,లక్ష్మీనారాయణ,రాజు, వీరాస్వామి, రాములు,శీను,నర్సయ్య,సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానాన్ని పిల్లలు అలవర్చుకోవాలి

**-రాయపర్తి ఎంపీడీవో కిషన్**



**రాయపర్తి,నవంబర్21(తరంగాలు):**
శాస్త్ర విజ్ఞానాన్ని పిల్లలు అలవర్చుకోవాలని రాయపర్తి ఎంపీడీవో కిషన్ అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబరాలు-2024 మండల స్థాయి పరీక్ష గురువారం మహాత్మ ఉన్నత పాఠశాల రాయపర్తి లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపర్తి మండల ఎంపీడీవో కిషన్ హాజరై మాట్లాడుతూ పిల్లలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని,సైన్సు పట్ల అవగాహన కలిగి ఉండి నిజజీవితంలో వినియోగం జరగాలని,చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు.చుట్టూ జరుగుతున్న అనేక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి ఎందుకు? ఏమిటి? ఎలా? అని తార్కికంగా ప్రశ్నించుకొని,మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, ఆలోచించి వాస్తవాన్ని అర్థం చేసుకోవాలన్నారు.ప్రపంచవ్యాప్తంగా సైన్సు రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని సైన్స్ పట్ల ఆసక్తిని కలిగి శాస్త్రీయ దృక్పథం కలిగిన పౌరునిగా ఎదగాలని కోరారు. చెకుముకి మండల కన్వీనర్ బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని అర్థం చేసుకొని మన సమాజానికి అనుకూలంగా మార్చుకోవాలని చిన్నప్పటినుంచి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు.రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉపయోగించుకొని మంచి విజ్ఞాన ప్రపంచాన్ని తయారు చేయాలని,పిల్లలు ఆ దిశగా ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు విజ్ఞాన ప్రపంచాన్ని సృష్టించాలని కోరారు.మండలంలోని 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో జిల్లా పరిషత్తు విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవాపూర్, గురుకుల విభాగంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రైవేటు విభాగంలో శ్రీ మహాత్మా ఉన్నత పాఠశాల జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహాత్మా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కే. రమేష్ ,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మల్లేశం, ప్రవీణ్ రెడ్డి,అరవింద్ కుమార్, సూర్య ప్రకాష్ ,సంతోష్, పద్మశ్రీ,పున్నమ్మ,విజయ, రమేష్,శ్రీనివాస్, సత్యనారాయణ, సందీప్ ,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి,ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు, అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నిమ్మల సురేష్,గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను,నిమ్మల అశోక్,మారబోయిన శంకరయ్య,దుడ్డు చంద్రం,పిట్టల లక్ష్మయ్య,బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య,చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్,దుడ్డు నవీన్,బుంగపట్ల వెంకట్,సూరబోయిన దయాకర్,బత్తెపు శేఖర్,మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్,దుడ్డు ఆంజనేయులు,చెవ్వ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



**కేసముద్రం,నవంబర్ 21, (తరంగాలు)**
మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కేసముద్రం పైండ్ల యాకయ్య అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య ఆధ్వర్యంలో కేసముద్రం ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారెంటీల పథకాన్ని కల్పిస్తానని నేటి వరకు కూడా అమలు చేయలేదనీ, హామీలు ఇచ్చిన 10 నెలలు గడుస్తున్న ఇప్పటికీ అమలు చేయలేదనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా హామీలతో మాత్రమే నెట్టుకు వస్తుందని ఆరోపించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ కందాల రంగన్న ,జానకి రాములు, పి వై ఎల్ జంపాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సుదగాని ఫౌండేషన్ చైర్మన్



**ఆలేరు ఆర్సీ, నవంబరు 21(తరంగాలు):**
హైదరబాద్,బోడుప్పల్ లో సోదర సమానులు, రాజకీయ విశ్లేషకులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడు గ్రామానికి చెందిన వి సుదర్శన్ రెడ్డి బోడుప్పల్ లో నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆత్మీయులు, నాయకులతో కలిసి హజరైన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎనుగు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం



**రఘునాథపల్లి,నవంబర్,21 (తరంగాలు)**
లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరన్ని గురువారం స్థానిక కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 80 మందికి పైగా అవసరార్థులకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ వారం ఉచితంగా ఇలాంటి శిబిరం ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో వృద్ధులకు యువకులకు మధుమేహ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్ కుమార్,కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పూర్వ అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి,లక్ష్మణ్, భైరగోని నవీన్ గౌడ్ గ్రామస్థులు పాల్గొన్నారు...

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండీషన్ పరిశీలించాలని సూచించారు.కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్.స్వామి,కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ధర్మ యుద్ధం





**-డిసెంబర్ 21న మాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి**

**-ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార మాదిగ**

**కేసముద్రం, నవంబర్ 21, (తరంగాలు)**

గురువారం కేసముద్రంలోని లక్ష్మి సాయి గార్డెన్లో ఎంఆర్పిఎస్ కేసముద్రం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మెస్ పీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ వ్యవహరించగ ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,వేల్పుల సూరన్న కాపు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను వివరించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబిసిడి వర్గీకరణను భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం లోనే మొట్ట మొదటగా అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగిందన్నారు.నాలుగు నెలలు గడిచినా కూడా ఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడక పోవడం మాదిగల పై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుందన్నారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల కమిటీని నియమించడం జరిగింది. కేసముద్రం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా కొమ్ము నాగరాజు మాదిగ,అధికార ప్రతినిధి జల్లె అనిల్ మాదిగ,ప్రధాన కార్యదర్శి జల్లంపల్లి ప్రవీణ్ మాదిగ,ఉపాధ్యక్షులు జల్లె హరీష్ మాదిగ ,మంద ప్రవీణ్ మాదిగ,దండు శరత్ మాదిగ, కార్యదర్శి పందుల అజిత్ మాదిగ ,వల్లందాసు శ్రీనాథ్ మాదిగ,ఎన్నిక కావడం జరిగింది.అలాగే జిల్లాఅధ్యక్షులు బండ వినయ్ మాదిగ,జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షుడు మంద విక్రమ్ మాదిగ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద శ్రీనివాస్ మాదిగ,పోలేపాక శంకర్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,బిర్రు యుగంధర్ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు, వలందాస్ రవికుమార్ మాదిగ,అంబేద్కర్ కమిటి మండల అధ్యక్షులు,ఏకాంబరం మాదిగ,మిట్ట గడుపుల జలంధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జే క్రాంతి



**కేసముద్రం, నవంబర్ 21, (తరంగాలు)**

గురువారం కేసముద్రం మండల ఎంపీడీవో గా జె. క్రాంతి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఎంపీడీవో డి. ఉదయశ్రీ మహబూబాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి నిజామాబాద్ జిల్లా నుండి బదిలీ పై వచ్చి కేసముద్రం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం..



**చెన్నారావుపేట,నవంబర్ 21(తరంగాలు):**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్యకారులు జెండా ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెలకలపల్లి పెద్ద వీరస్వామి,కార్యదర్శి ఈర్ల పెద్ద రమేష్, ఉపాధ్యక్షులు ఈర్ల చిన్న రమేష్, పెద్దమనిషి చిరబోయిన బిక్షపతి, సారుకొల్లా పెద్దమనిషి నిమ్మనబోయిన రమేష్ మరియు మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం





**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి....**

**తరంగాలు /సంగెం**

సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు. వసతి గృహాన్ని కలియ తిరిగి వారు పరిశీలించారు సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాల్వా కప్పి సత్కరించారు అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు.మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల మాట్లాడుతూ మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారుమహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి

**-శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**




**నర్సంపేట ఆర్సి,నవంబర్ 21 (తరంగాలు):**

మహిళలు అర్థికంగా రాణించినప్పుడే ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని, మహిళలు ఈ ఉచిత శిక్షణ,ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార సాధికారత సంస్థ వారీ అధ్వర్యంలో నర్సంపేట మండలం మధన్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 21 (తరంగాలు):**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్. ఆర్.ఐ. అధ్యక్షులు శానబోయిన రాజకుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు తాళ్ల నరసయ్య,కార్యదర్శి పెసరు గంగాధర్,డైరెక్టర్స్ చెక్క భూషణం,కీసరి కుమారస్వామి,ఈర్ల రమేష్, సారా రమేష్, చెక్క దేవేందర్, పెద్దలు ముత్యాల సాంబమూర్తి, నైనా బోయిన రవి,పెసరు సంజీవ,ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



**శేరిలింగంపల్లి నవంబర్ 21 (తరంగాలు):**

శేరిలింగపల్లి"ఎస్ ఎం ఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కొండాపూర్ మసీద్ బండ"హైదరాబాద్ శేర్లింగంపల్లి నియోజ కవర్గం ఏరియాలో రాహుల్, అర్మేంద్ర కుమార్, మనీష్, అనే భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్ శివ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది. వాళ్లకు గత సంవత్సరం 2023 డిసెంబర్ నెల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ ఏదోరకంగా మభ్యపెడుతూ కార్మికులను పంపించేవారు. కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి భవన నిర్మాణ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ఎస్ఎంఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ శివ తో, మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికులకు రావలసిన మొత్తం వేతనం 85000/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# బీసీ డేటికేషన్ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**-స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందే**

**-బైరి రవికృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 21(తరంగాలు)** హన్మకొండ కలెక్టరేట్ కు వచ్చిన బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు ని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో, ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారినా, బీసీ సంఘాలు ఎన్నో నిరసనలు, ధర్నా లు చేసిన ఈ కేంద్ర ప్రభుత్వలు బీసీ కులగణన పైన స్పందించలేదు.తెలంగాణ రాష్ట్రములో ఎన్నికల ముందు కామారెడ్డి మీటింగ్ లో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈ రాష్టంలో బీసీ కులగణన చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేస్తున్న సందర్భంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని బీసీ కులాలు, అన్ని బీసీ బీసీల సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగణన పూర్తి అయ్యిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి వాటా కేటాయించాలని కోరారు. ఈడబ్ల్యుసి రిజర్వేషన్లను తొలగించాలని,చట్టసభలో బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్,బీసీ సంక్షేమ జిల్లా సంఘం నాయకులు కర్నె రవీందర్, సాగర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల జనగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి

**-బి.సి లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి**

**-బి.సి కమీషన్ కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 21 (తరంగాలు)** 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మొట్టమొదటి సారి చేపడుతున్న సమగ్ర బి.సి జనగణన చట్టం ముందు నిలిచేవిధంగా ఉండాలని, ఆ దిశగా బి.సి సమాజ సమస్యలను గుర్తించి,సమగ్ర కుల జనగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణలో కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మెన్ సాయిని నరేందర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతీకుమార్ లు ధన్యవాదాలు తెలుపుతూ 35 డిమాండ్లతో కూడిన తన నివేదికను బి.సి డెడికేషన్ కమీషన్ కు అందించారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బి.సి డెడికేషన్ కమీషన్ బహిరంగ విచారణలో పాల్గొని కమీషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు కు నివేదికను అందించి ప్రసంగించారు. సమగ్ర కుల జనగణన జరపాలని ఆ జనగణన చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలని, కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని, బి.సి ల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా లెక్క వేయాలని, స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలని, విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచినీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. భారతదేశానికి వెన్నుముకగా ఉన్న బి.సి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామికీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారని, ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ పట్టభద్రులను తయారు చేసి తద్వారా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని, ఉత్పత్తి రంగం నుండి సేవా రంగంలోకి మారిన వారికి నిత్యం పని దొరకక చాలీ చాలని వేతనాల వల్ల అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో బి.సి యువత అసంఘటిత రంగంలో సేవ చేస్తుందని తెలిపారు. ప్రైవేటు విద్యా, వైద్య ఖర్చులతో నానాటికి పెరుగుతున్న జీవన ఖర్చులను భరించలేక అప్పుల పాలై కుటుంబాలను విడిచి పారిశ్రామిక నగరాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ప్రైవేటీకరణలో కార్పొరీకరణ వల్ల పెద్ద మాల్స్ రావడం వల్ల చిరు వ్యాపారాలు, మధ్యస్థ వ్యాపారాలు, విద్యా సంస్థలపై ఆధారపడిన బి.సి సమాజం తీవ్రంగా నష్టపోతుంది. నిరుద్యోగ సమస్య బి.సి సమాజంలో ఎక్కువగా ఉందని నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. అభివృద్ధి పేరుతో విద్వంసం జరిగి నిరాశ్రయులైన వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని, గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వచ్చి అడ్డ మీద కూలీలుగా బతుకుతున్నవారికి, నివాసం లేక, ఫుట్ పాత్ లపై జీవనం గడుపుతున్నారని అలాంటి వారికి ఆసరాగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఏ వర్గాల్లో లేని క్రిమీలేయర్ విధానాన్ని బి.సి లో ఎత్తి వేయాలని, జాతీయ న్యాయ కళాశాలల్లో, జుడీషియరీలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి సమాజానికి నష్టం చేస్తున్న ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని, చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పోరాటం చేయాలని అన్నారు. బి.సి లు రాజకీయంగా ఎదగడం కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని, మంత్రి పదవుల్లో బి.సి లకు 50 శాతం కేటాయించాలని, పబ్లిక్ సర్వీస్ కమీషన్ల లాంటి నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బి.సి లకు కేటాయించాలని డిమాండు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలని. జాతీయ స్థాయిలో జరిగే జనగణనలో బి.సి జనగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. అత్యంత వెనుకబడిన తరగతులు (ఎం బి సి), సంచార జాతుల స్థితిగతులను సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలి. కుల కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, ఎం బి సి ల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరాస్వామి, ఒబిసి జాక్ నాయకులు నారాయణగిరి రాజు,మేరు సంఘం నాయకులు వెంకట్రాజ్యం, యాదవ సంఘం నాయకులు సిద్ధిరాజ్ యాదవ్,పెరిక సంఘం నాయకులు వడ్డే రవీందర్ వివిధ సంఘాల నాయకులు డేవిడ్, రమేష్, నయీమొద్దీన్, కత్తుల కవిత, వీరభద్రయ్య, ముదురుకోల విజయ్ కుమార్, ఆలకుంట్ల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కెసిఆర్ కు ఎమ్మెల్యే జీతం ఎందుకు ?

**-టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ప్రతినిధి,నవంబర్21(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీకి రాకుండా జీతం ఎందుకు తీసుకుంటున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు .ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే బాగుండేదని అన్నారు.కెసిఆర్ ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఫామ్ హౌస్కే పరిమితమై శాసనసభ సభ్యుడిగా జీతం తీసుకోవడం ఎంతవరకు సమంజసము స్పష్టం చేయాలన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాలకైనా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతలను నిర్వర్తించాలని వెంకట రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# గిరిజన రైతులు,నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 21 (తరంగాలు):** గిరిజన రైతులను ,నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అనుమతి నిరాకరించడం ముఖ్యమంత్రి నియంత పాలనకు నిదర్శనం అని అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించి పోలీస్ పాలన సాగిస్తుందాన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులు అన్నలకు, అల్లుల్ల కోసం పేద,గిరిజన, దళిత,బలహీన వర్గాల రైతుల భూములను గుంజుకుంటున్నాడని, మానుకోట ఉద్యమ స్ఫూర్తిని ప్రజలు ఇంకా మరువలేదన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ జరిగితే తమ బండారం బయటపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిందన్నారు.144 సెక్షన్ విధించి పోలీస్ లతో సభను అడ్డుకున్నారు కాని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంత ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తారన్నారు. కొంతమంది పోలీసులు కాంగ్రెస్ పార్టీ జేబులో కార్యకర్తలుగా మారారని ఆరోపించారు.శాంతియుతంగా బిఆర్ఎస్ పార్టి మహ ధర్నా కార్యక్రమాన్ని గిరిజన రైతుల అండగా నిర్వహిస్తామని చెప్పిన పోలీస్ లు ప్రభుత్వము రాజ్యాంగ విరుద్ధంగా పక్షపాతంగా ప్రవర్తిస్తుంది ఇప్పటి కైన ప్రభుత్వము,పోలీస్లు తమ తీరును మార్చుకోవాలి .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి గిరిజనులను ఉపయోగించుకుని నేడు వారి పైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ దొంగ బుద్ధికి నిదర్శనం అన్నారు. గిరిజనులకు రైతు భరోసా ఇవ్వలేదు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్ష చూపుతోందని అన్నారు.

# వెల్దండలో ముదిరాజ్ మహాసభ నాయకుల సమావేశం



**వెల్దండ, నవంబర్ 21 (తరంగాలు)** బుధవారం రోజు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు నీలం మధు, కొల్లాపూర్‌లో జరిగే ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమానికి వెళ్ళే సందర్భంగా, వెల్దండ ముదిరాజ్ నాయకులతో సమావేశమయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా, వెల్దండ ముదిరాజ్ నాయకులు నీలం మధుకి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, ప్రతి ముదిరాజ్ నాయకుని వెంబడి ఉంటానని, ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని నీలం మధు నాయకులతో మాట్లాడారు. మృత్యుకార ప్రపంచ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య, మండల అధ్యక్షులు మల్లేష్, ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు కాషారపు వెంకటయ్య, ముదిరాజ్ లింగం, కృష్ణ, ముదిరాజ్ భయ్యా, మల్లయ్య, ముదిరాజ్ బాలరాజ్, దేవేందర్, బాలకృష్ణ, గోపాల్, శ్రీనివాస్, యాదయ్య, గణేష్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండలో సమగ్ర కుటుంబ సర్వే, నర్సరీ పరిశీలన



**ఊరుకొండ, నవంబర్ 21 (తరంగాలు)** కోరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి మరియు ఇప్పలపాడు గ్రామాలను సందర్శించి, అక్కడి సమగ్ర కుటుంబ సర్వే పనితీరును మండల అధికారులు పరిశీలించారు. అదేవిధంగా, ఊరుకొండ పేట నర్సరీ పనులను, ఇప్పలపహడ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న వివరాలను ఉపాధ్యాయుల రిజిస్టర్లలో పరిశీలించారు. మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్శనలో తాసిల్దార్ రామకోటి, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈఓ మురళీమోహన్, ఎంపీ ఓ లక్ష్మణ్, రవికుమార్, అసో వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది





-ముఖ్యమంత్రి రేవంత్ కు పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు
-కేసీఆర్ మహావృక్షం,అనితర సాధ్యం అనుకున్న తెలంగాణను సాధించి పెట్టారు
-రేవంత్ దమననీతిని ఎండగడుతూ జాతీయ హక్కుల కమిషన్స్ ను కలిశాం
-గిరిజన,దళిత రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలి
-లగచర్ల రైతులకు సంఘీభావం తెలుపుతూ ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ
-రేవంత్ పతనం కొడంగల్ నుంచే మొదలైంది
-ఎంపీ వద్దిరాజు రవిచంద్ర...





**ఖమ్మం ప్రతినిధి,నవంబర్21(తరంగాలు):** ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి 10ఏండ్ల పాటు గొప్పగా అభివృద్ధి చేసిన మహావృక్షం వంటి కేసీఆర్ ని ఉద్దేశించి ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతులపై ప్రభుత్వ దమననీతిని, దౌర్జన్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మంలో గురువారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించింది. పెవిలియన్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు నల్లకండువాలు, బ్యాడ్జీలు ధరించి,కాగడాలు చేబూని మయూరి సెంటర్,పాత బస్టాండ్,వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగారు.ఈ ర్యాలీలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి నడిచారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పరిశ్రమల మంత్రి కేటీఆర్ రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల, దాని పరిసరాలలో 14వేల ఎకరాలు సేకరించి అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా సిటీని నెలకొల్పే సమయంలో ఎన్నికలు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ దానిని పక్కనపెట్టి తన నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీలు పెట్టేందుకు గిరిజన, దళిత,బీసీ రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా భూముల్ని బలవంతంగా లాక్కుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులపై పోలీసుల చేత దాడులు చేయించడాన్ని, దమనకాండకు పాల్పడాన్ని జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు.రేవంత్ రెడ్డిపై కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని,రైతుల ఆగ్రహానికి



గురికాక తప్పదన్నారు. లగచర్ల రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలని,జైళ్లలో ఉన్న వాళ్లను విడుదల చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శనలో జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ,కూరాకుల నాగభూషణం, రాకేష్ రెడ్డి,పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్,శీలంశెట్టి వీరభద్రం,బొమ్మెర రాంమూర్తి, తోట వీరభద్రం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.ర్యాలీ పొడుగుతా గులాబీ కండువా లు ధరించిన,జెండాలు చేతబట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# చెన్నారావుపేట పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

-వరంగల్ రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్





**చెన్నారావుపేట,నవంబర్ 21(తరంగాలు ):** చెన్నారావుపేట ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ వారు మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సెక్రటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్నిరకాల వసతులను వినియోగించుకొని పదవ తరగతిలో 10 / 10 జీపీఏ సాధించాలని భవిష్యత్తులో ఉన్నతరంగాలలో ప్రవేశించి ఇలాంటి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేయాలన్నారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో లేని డిజిటల్ టీవీలు కంప్యూటర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రోటరీ క్లబ్బు లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయుటకు ముందు ఉంటుందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ శ్రీనాథ్,వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేసిన కార్యక్రమాలను వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మైక్ సెట్ ను అందజేయడం వల్ల విద్యార్థులు సాంస్కృతిక రంగంలో ముందుంటారని హామీ ఇస్తూ రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలను రోటరీ క్లబ్ వారు దత్తత తీసుకొని ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు సహాయం చేయాలన్నారు. చెన్నారావుపేట మండల పి ఆర్ టి యు అధ్యక్షులు పూజారి సురేందర్ మాట్లాడుతూ ,రోటరీ క్లబ్ వారు చెన్నారావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ఉప్పరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతూరు సుధాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ రవి,ఉమాదేవి ,రజిని, సైదా కౌసర్, రాజశేఖర్లు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న చెరువు

-చెరువును చెత్త కుప్పగా మార్చిన వైనం





**ఆందోల్,నవంబర్ 21(తరంగాలు):** ఆందోల్ మండలం లోని కన్సంపల్లి గ్రామంలోని చెరువు డంపింగ్ యార్డ్ ను తల్పిస్తుంది అనడం లో అతిశయోక్తి లేదు.గ్రామంలో డంప్ యార్డ్ లేనట్టుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామం లో సేకరించిన చెత్తను గ్రామ శివారు లోని చెరువులో డంపు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చెరువులో ఎన్నో రకాల శుక్క జీవులు ఉంటాయి అన్ని వివరించ వలసిన పంచాయితీ కార్యదర్శి ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు అంటున్నారు.చెరువులో వేసిన చట్టను రీసైకిలింగ్ చేయాల్సింది పోయి కాళచుతున్నారని,ఇలా చెత్త కాల్చడం వల్ల గాలి కాలుష్యం అవుతుందని, గ్రామంలో సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గోరేటి భరత్‌కు ఆర్థిక సాయం



**వెల్దండ, నవంబర్ 21(తరంగాలు):** వెల్దండ మండల పరిధిలో కుప్పగల గ్రామానికి చెందిన గోరేటి భరత్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. అతనికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చీమర్ల అర్జున్ రెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం. అందించారు.అర్జున్ రెడ్డి మాట్లాడుతూ, "గోరేటి భరత్ కుటుంబానికి అండగా ఉంటానని, అతని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకారాలు అందిస్తానని" పేర్కొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్,బేసిక్ పే అమలు చేయాలి

-ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 21 (తరంగాలు)** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) కు చెందిన అల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం నవంబర్ 23వ తేదీ లోపు జీవో రిలీజ్ చేయాలనీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పత్రిక ప్రకటనలో కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వైద్యులను రెగ్యులర్ చేసిన విధంగానే మిగతా ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అనగా సమాన పనికి సమాన వేతనం 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఆల్. క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని గతంలో పోయిన నెల అక్టోబర్16 న మహా ధర్నా చేసి కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి స్పందన కమిషనర్ నుంచి రాకపోవడం వల్ల భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించబోతున్నామునీ మీడియా ప్రకటనలో తెలియజేశారు. త్వరలో ఉద్యోగ సంఘాలతో కలిసి కార్యచరణ దిశా దశ తెలియజేస్తామని చెప్పారు.. ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని , ఉద్యోగితోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎన్ .హెచ్.ఎం. ఉద్యోగులను క్యాడర్ వైస్ గా విలీనం చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరికీ వెయిటేజ్ ఇవ్వాలని అది కూడా 20 నుంచి 30 కి పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది,సంవత్సరానికి ప్రతి ఒక్కరికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని, 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ ప్రకటించి వారికి నెలకు పెన్షన్ 25 వేల రూపాయలు ఇవ్వాలి, దేశంలో పలు రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను పలు రాష్ట్రాల్లో రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలు హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర , ఒడిస్సా చేశారు. అదే మాదిరిగా ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంలో కూడా రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. నవంబర్ 16 తేదీలోపు చేస్తానని కమిషనర్ హామీ మేరకు ఒక నెల మీద పది రోజులు సమ్మె వాయిదా వేయడం జరిగింది. ఈనెల నవంబర్ 23వ తేదీ లోపు ప్రభుత్వాధికారులు వెంటనే క్యాడర్ ఫిక్సేషన్, బేసిక్ పే వేతనాలు జీవోను విడుదల చేయకుంటే ఉద్యోగులందరూ ప్రతి జిల్లాలో డిస్టిక్ కలెక్టరేట్ ముందట (లేదా)డి.ఎం. అండ్.హెచ్.ఓ కార్యాలయం ముందట తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో సమ్మెలో పాల్గొంటామని సమావేశంలో తెలియజేయడం జరిగింది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యం

**-ఆర్టీసీ ఎదుగుదలకు డ్రైవర్ కండక్టర్ లే కీలకం**
**-నల్గొండ రీజినల్ మేనేజర్ రాజశేఖర్**



**నల్గొండ ప్రతినిధి,నవంబర్21(తరంగాలు):** ఉద్యోగుల సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆర్టీసీ అభివృద్ధికి డ్రైవర్లు, కండక్టర్లు కీలకమని ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం.రాజశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ రిజియన్ ట్రైనింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన రీజినల్ స్థాయి ప్రగతి చక్ర అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించడం వల్ల అధిక ఆదాయం పొందటం సాధ్యమవుతుందని అన్నారు.నల్గొండ రీజన్ పరిధిలోని ఏడు డిపోలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్మ్ డ్రైవర్లు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు,మెకానిక్ లు, ఆర్టీషన్స్,హెల్పర్ లకు శాలువాలు, నగదు పురస్కారాలతో సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ బస్ స్టేషన్ గా ఎంపికైన దేవరకొండ బస్టాండ్ డిపో మేనేజర్ ను ఆయన ఈ సందర్భంగా సన్మానించారు. ఉద్యోగులు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తేవడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రగతి చక్ర అవార్డులు పొందిన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ప్రగతి చక్ర అవార్డులకు నల్గొండ రీజియన్ పరిధిలో ఎంపిక కావడం సంతోషంగా ఉందని ముమ్ముందు ఎక్కువమంది అవార్డులు పొందేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ యం లు మాధవి,శివశంకర్, నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్, దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు, మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, కోదాడ డిపో మేనేజర్ శ్రీ హర్ష, సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, యాదగిరి గుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్,ఇతర ఉన్నతాధికారులు ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# టెండర్ అయిన పనులను రద్దు చేయించిందెవరూ....

**-కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**



**నర్సంపేట ఆర్సి నవంబర్ 21 (తరంగాలు):** టెండర్ అయిన పనులను రద్దు చేయించిందెవరో చెప్పాలని కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కోరారు.మున్సిపల్ 14 ఫైనాన్స్ ఆర్థిక సంవత్సరం నిధుల నుండి 1వ వార్డులో 18వ తేదీ సోమవారం రోజున 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసమై టియుఎఫ్ ఐ డి సి నిధుల నుండి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. అందులో భాగంగా మున్సిపల్ సమావేశంలో ఆ పనులకు తీర్మానమై టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగింది.1వ వార్డు అభివృద్ధి కోసమై మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 1 కోటి 60 లక్షల రూపాయలు సిసి రోడ్లు, డ్రైనేజి పనుల కోసం కేటాయించడం జరిగింది. ఇట్టి వివరాలు బోడ దాస్రు ఇంటి నుండి కాసుల విజయ ఇంటి వరకు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు 25 లక్షలు రూపాయలు,ముల్క భాస్కర్ ఇంటి నుండి ముష్కే కరుణాకర్ ఇంటి వరకు సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు,భూషణబోయిన లక్ష్మయ్య ఇంటి నుండి కల్వచర్ల మాధవచారి ఇంటి వరకు సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు 15 లక్షల రూపాయలు,టెంకురాళ్ల సుధాకర్ ఇంటి నుండి శీరంశెట్టి రమేష్ ఇంటి వరకు సీసీ డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు,ఆడెపు లక్ష్మి ఇంటి నుండి బానోత్ సూక్య ఇంటి వరకు 2లక్షల 50 వేల రూపాయలతో సిసి రోడ్డు,ఎండి పాష ఇంటి నుండి యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు 20 లక్షల రూపాయలు,బోడ దస్రు ఇంటి నుండి భయ్యాబోయిన సోమయ్య ఇంటి వరకూ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు,యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి నుండి గడ్డం సమ్మక్క ఇంటి వరకు సిసి రోడ్ డ్రైనేజీ పనులకు 7 లక్షల 50 వేల రూపాయలు,కల్వచర్ల లింగాచారి ఇంటి నుండి కుసుంభ వినోద ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 10 లక్షల రూపాయలు,కుసుంభ వినోద ఇంటి నుండి కొండపర్తి దేవేందర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 5 లక్షల రూపాయలు,కీసర భాస్కర్ రెడ్డి ఇంటి నుండి మెరుగు పైడి ఇంటి వరకు ఇరువైపులా డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు,సిరికొండ సుమన్ ఇంటి నుండి భాస్కర్ రెడ్డి ఇంటి వరకు సిసి డ్రైనేజ్ పనులకు 2 లక్షల 50 వేల రూపాయలు,సిరికొండ సాంబయ్య ఇంటి నుండి మహిళా పొదుపు సంఘం వరకు సిసి డ్రైనేజ్ పనులకు 2లక్షల 50 వేల రూపాయలు,కొంగ పూలమ్మ ఇంటి నుండి దంచనాదుల సురేష్ ఇంటి వరకు సిసి రోడ్డు సిసి డ్రైనేజ్ పనులకు 7 లక్షల 50 వేల రూపాయలు,అంబటి కొమురయ్య ఇంటి నుండి ఎండి పాషా ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 5 లక్షల రూపాయలు,గాలి మల్లయ్య ఇంటి నుండి చింతల రమేష్ ఇంటి వరకు సిసి రోడ్ 5 లక్షల రూపాయలు, గుంటి సంజీవ ఇంటి నుండి రేవతి ఇంటి వరకు సిసి డ్రైనేజ్ 2 లక్షల 50 వేల రూపాయలు,శ్రీరంగం రేవతి ఇంటి నుండి కొండపర్తి దేవేందర్ ఇంటి వరకు సిసి డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు,కుక్కల శ్రీను ఇంటి నుండి చేగొండ పాండు ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు15 లక్షల రూపాయలు,యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి నుండి కుసుంభ వినోద ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు..ఈ విధంగా 1 కోటి 60 లక్షల రూపాయలు మున్సిపల్ లో తీర్మానమై టెండర్ కూడా వెయ్యడం జరిగింది.అట్టి టెండర్ ఎస్సీ రిజర్వేషన్ అయినందున టెండర్ ఎవరు వేయకపోతే పనులు రద్దయితాయని తెలిసి నర్సంపేటలోని మంద ప్రసాద్ ను టెండర్ వెయ్యమని తనకు టెండర్ డబ్బులు నేనే ఇచ్చి స్వయంగా టెండర్ వేయించడం జరిగింది.ఆ పనులు ఏమయ్యాయని అని మున్సిపల్ ఎఈ ని సంప్రదించగా 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు పనులు రద్దు అయ్యాయని చెప్పడం జరిగినది. ఎవరు రద్దు చేయించినారు అని అడగగా పూర్తి వివరాలు నాకు తెలియజేయలేదు.కావున దయచేసి అట్టి పనులు ఎవరైతే రద్దు చేయించారో వారి వివరాలు తెలియజేయాలి.1వ వార్డు ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నారని పలుమార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వడం జరిగినది.మున్సిపల్ లో కమిషనర్ కు చైర్పర్సన్ కు వివిధ రకాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది.దీని కారణంగా 1వ వార్డు వెనుకబడిన వార్డుగా గుర్తించి మా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 1వ వార్డు అభివృద్ధి కొరకై 1 కోటి 60 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. కావున 1వ వార్డు అభివృద్ధి పనులు రద్దు చేయించిన వారు ఎవరో దయచేసి.ఇట్టి టెండర్ అయిన పనులను మున్సిపల్ కమిషనర్ ఏఈ తో వెంటనే ప్రారంభించాలని కోరుకుంటున్నాను.

# గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు.

**-జస్టిస్ చంద్రకుమార్**




**వరంగల్,నవంబర్ 21(తరంగాలు):** వ్యవసాయ రంగంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ పంటలు పండిస్తున్న రైతాంగానికి గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.

గురువారం వరంగల్ నగరంలోని అబ్బనీకుంటలో ఉన్న తెలంగాణ రైతు సంఘం భవనంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి జస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని,కనీస మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వం, పంటలు కొనుగోలు చేయనందువల్ల రైతులు వ్యాపారులకు అమ్ముకోవడంతో నష్టాల పాలవుతున్నారని ప్రభుత్వాలే కొనుగోలు చేసి వ్యాపారులకు అమ్మాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**-ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు తీరలేదు**
**-ప్రొఫెసర్ వెంకటనారాయణ**

రైతులు, అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఇన్సూరెన్స్ పాలసీలు లేవని కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనకారంగా ఉందని ఆయన తెలిపారు.పరిశ్రమల పేరుతో రైతుల భూములను లాక్కోవడం సరికాదన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాలలో, దేశం అభివృద్ధి చెంది ప్రాజెక్టుల నిర్మాణాలు హైబ్రిడ్ విత్తనాలు వాడడంతో పాటు రసాయనిక ఎరువులు ఉపయోగం వల్ల పంట అధిక దిగుబడి వచ్చిన రైతులకు మేలు జరగడం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య,ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంభ బాబురావు, సోమ రామ్మూర్తి,హంసల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**-కూకట్పల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు**



**కూకట్ పల్లి, నవంబర్21(తరంగాలు):** యువశక్తి ప్రతినిధి అంజిబాబు :జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. గురువారం రోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్, జర్నలిస్ట్ అంజిబాబు నాగుల, జర్నలిస్ట్ పుట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెలక్షన్ కమిటీ ద్వారా నష్టపోయిన పీహెచ్డీ విద్యార్థులకు న్యాయం చేయాలి.

**-జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్.**
**-నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాపరెడ్డి కి వినతి.**



**వరంగల్ నవంబర్ 21(తరంగాలు):** సెలక్షన్ కమిటీ ద్వారా నష్టపోయిన పిహెచ్డి విద్యార్థులకు న్యాయం చేయాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి ని కోరారు. గురువారం నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు వ్యవస్థాపకుడు మంగళపల్లి హుస్సేన్ తో కలిసి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ భవనంలో యూనివర్సిటీ నూతన విసి ప్రతాప రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. సెలక్షన్ కమిటీ, హెచ్ ఓ డి, డిన్ అండ్ ఫ్యాకల్టీ సోషల్ సెన్స్, ద్వారా నియమించిన కొంతమంది విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని దానిపై సమగ్ర విచారణ జరిపి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని అదేవిధంగా తక్కువ మార్కులు వచ్చిన వారికి కొంతమందికి ఇవ్వడం జరిగిందని, అన్నారు. విద్యార్థుల తరపున అనేక రోజులు దీక్షలు చేసిన కొంతమంది వ్యక్తులకు ఇవ్వలేదని వారికి ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి భోజనం సదుపాయం, మంచి వాతావరణం కల్పించి, హాస్టల్ వసతులు, విద్యార్థుల సమస్యలు, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు సకాలంలో అందించి, మంచి పరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, ఎం యాకయ్య, దేశగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం

**-బూత్ స్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉండే వారిని బూత్ అధ్యక్షులుగా నియమించాలి**



**శేరిలింగంపల్లి నవంబర్ 21(తరంగాలు):** లింగంపల్లి డివిజన్, మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రిటర్నింగ్ అధికారి సుభాష్ చందర్ గారితో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో బూత్ అధ్యక్షుల నియామకం ఉంటుందని ,వారిని ఎన్నుకునే ప్రక్రియా విధానం గురించి వివరించడం జరిగింది, అలాగే బూత్ అధ్యక్షులుగా కార్యకర్తలకు ప్రజలకు ఎవరు అందుబాటులో ఉంటారో అలాంటి వారినీ నియమించాలని కోరినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ . ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్, ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, బాల్ద అశోక్, వసంత్ కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, కృష్ణ ముదిరాజ్, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, డివిజన్ నాయకులు, పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థికసాయం

**శేరిలింగంపల్లి నవంబర్ 21(తరంగాలు):** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ కి చెందిన కె.ముత్యాలమ్మ (88) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. శివరాజ్ గౌడ్, పుట్టం దేవి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# అయ్యప్ప సేవలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత....





**శేరిలింగంపల్లి నవంబర్ 21(తరంగాలు):** రంగారెడ్డి నగర్ 127 డివిజన్ ఏపిహెచ్ బి కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి మానసిక ప్రశాంత, అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆంజనేయులు, కృష్ణంరాజు, మువ్వా శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఎర్వ సాయి కిరణ్, సంక్షేమ సంఘం సభ్యులు రామచంద్రరావు, ధనుంజయ్ రావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం..

**-నీలం మధు ముదిరాజ్..**

**-ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో సంప్రదాయ మత్స్యకారుల మహాసభ..**

**-నీలం మధుకు ప్రతి మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన మత్స్యకారులు..**

**-పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ,డప్పు వాయిద్యాలు,పూలు చల్లుతూ, బాణాసంచాలతో స్వాగత ర్యాలీ**



**ఆందోల్, నవంబర్ 21(తరంగాలు):** మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ పట్టణం ఎస్ ఎమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సాంప్రదాయ మత్స్యకారుల 8వ మహాసభలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడీల శ్రీనివాస్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పులతో, భారీ ర్యాలీతో నీలం మధు కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు గానే చూసిన మత్స్యకారులను రేవంత్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.ఆ దిశగానే చెరువుల సంరక్షణకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి హైడ్రాను ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగననతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరగడంతో చట్టసభల్లో మన వానిని వినిపించే అవకాశం లభించనుందన్నారు. ఇప్పటికే ముదిరాజులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని త్వరలో మన సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మన జాతిని గౌరవించి జాతి అభ్యున్నతి కోసం సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్ సోదరులంతా స్థానిక ఎన్నికల్లో సహకరించి కాంగ్రెస్

# మహిళల భద్రత,రక్షణకు అధిక ప్రాధాన్యత





**-దేశ ప్రగతి మహిళా సాధికారతం మీద ఆధారం**

**-మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క,ఎంపీ డా. కడియం కావ్య**





**వరంగల్ ప్రతినిధి,నవంబర్21(తరంగాలు ):** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్న కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు, భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తున్నదని మంత్రి సీతక్క,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్, మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్క తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,148 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకుని విధులకు హాజరవుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో.. ఆ ప్రాంతం బాగుపడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వార మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు.దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ రోజు కానిస్టేబుళ్ల పరేడ్ ఎంతో కనుకల విందుగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గానే కాదు ఒక డాక్టర్ గా మహిళా కానిస్టేబుళు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉండాలని సూచించారు.ఒక మగాడు చదువుకుంటే అతడు మాత్రమే బాగుపడతాడు ఒక మహిళ చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది అనేది అక్షరాల నిజమన్నారు.విధి నిర్వహణలో చిన్నారులు, వృద్ధులు ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమను కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి నవంబర్ 21(తరంగాలు):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు, కాలనీ వాసులు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని గచ్చిబౌలి కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు, యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని ,మెరుగుపరచాలని విద్యుత్ సమస్యలను మరియు విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరగా.. కార్పొరేటర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ



నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్,శ్రీనివాస్, నరసింహ స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# సేవాదళ్ జాతీయ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్ ను సన్మానించిన పిట్టల బాలరాజ్



**ఆలేరు ఆర్సీ, నవంబరు21(తరంగాలు) :**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయినా కాంగ్రెస్ సేవలను వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులోని గాంధీభవన్లో శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కి, కనుకుల జనార్దన్ రెడ్డి, ఆల్ ఇండియా ట్రెజరీ కనుకుల జనార్ధన్ రెడ్డి, మాజీ పిసిసి హనుమంతరావు, మాజీ ఎంపీ కేశవరావు, తెలంగాణ ఇన్చార్జి దీపా దాస్ మునిసి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సేవ దళ్లో పనిచేసిన నాయకులకు పార్టీ కోసం ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులకు కాంగ్రెస్ అధికారంలో వచ్చినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు సన్మాన కార్యక్రమం ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ను శాలువాతో సత్కరించారు. ఆల్ ఇండియా ప్రెసిడెంట్ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అనుబంధ సంఘంలో 1990 లో విద్యార్థి విభాగంలో ఐదు సంవత్సరాలు ఆరు సంవత్సరాలు యూత్ కాంగ్రెస్ విభాగంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా 2001 నుండి సేవాదళ్ విభాగంలో టౌన్ కార్యదర్శిగా జిల్లా కార్యదర్శిగా జిల్లా చీఫ్ ఆర్గనైజర్ గా జిల్లా సేవాదళ్ చైర్మన్ గా 2009 అలాగే 2018 రాష్ట్ర సహా కార్యదర్శి 2023 మూడులో రాష్ట్ర కార్యదర్శిగా ఈ విభాగంలో పని చేసుకుంటూ యాదాద్రి జిల్లా సేవాదళ్ బలోపేతం చేసిన అలాగే అక్కడ జిల్లాలో ఎమ్మెల్యేలు గెలుపు కొరకు ఆలేరు నియోజవర్గం గాని భువనగిరి నియోజకవర్గం గాని సేవాదళ్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయం కొరకు పనిచేసిన నాయకులు అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో సేవాదళ్ కార్యకర్తలు సైనికులుగా పనిచేసిన భువనగిరిగాని ఆలేరు గాని జనగాం మునుగోడు పనిచేసినారు. అలాగే ప్రత్యేకంగా నల్గొండ పార్లమెంట్ సేవాదళ్ ఇన్చార్జిగా పనిచేసిన పార్టీ కోసం ముందుండి కార్యక్రమాలు సేవలు అందించినందుకు పార్టీ నేతలు యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ నాయకులకు ప్రత్యేక సన్మానం చేసినట్లు ఆయన వివరించారు. సేవాదళ్లో ప్రశ్నించి పనిచేసే నాయకులకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని భరోస కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సేవాదళ్ వారు తెలియజేస్తారని ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడంగానే ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు 500 కు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఆరోగ్యశ్రీ మరెన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని రైతుబంధు గాని రైతు రుణమాఫీ గాని ఇంద్రమ్మ ఇండ్లు గాని ఎన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాబోయే రోజుల్లో ఇంకెన్నో కార్యక్రమాలు ఇవ్వాలా 10 సంవత్సరాల నుంచి ఉద్యోగ భర్తీ చేయలే టిఆర్ఎస్ గవర్నమెంట్ చేయలేదని కాంగ్రెస్ గవర్నమెంట్ 50 వేల పోస్టులు భర్తీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బార్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవీందర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సప్పిడి శిరీష, ఉమారాణి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఉమాకాంత్, రాజేష్ ఠాకూర్, ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు






**ఆలేరు ఆర్సీ, నవంబరు 21 (తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ ఐటిఐ కళాశాలలో గురువారం రోజు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజి పాల్గొని వారు మాట్లాడుతూ సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని దీని ద్వారా ప్రతి మనిషికి ఆకస్మికంగా అవసరం పడే ఈ సిపిఆర్ ద్వారా వైద్యం అందించవచ్చు అని వారు ఈ సందర్భంగా అన్నారు. సిపిఆర్ అనేది మనిషికి హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రథమ చికిత్స ద్వారా బ్రతికించే అవకాశాలు ఉంటాయన్నారు. సమాజంలో హార్ట్ ఎటాక్ అనేది మామూలుగా అయిపోయినది అది వయసుతో నిమిత్తం లేకుండా ఎప్పుడైనా రావచ్చు దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సి పి ఆర్ పై అవగాహన పెంచుకోవాలి అని తెలిపారు . విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి వైద్య అవసరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అవలరించుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని వారు అన్నారు. సమాజంలో క్రమశిక్షణతో మెలగాలని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటాకొండూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్ హమీద్ పాష, కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వైశాఖ రెడ్డి, కౌన్సిలర్ ఇరపాక నరసింహ, టౌన్ కమిటీ డైరెక్టర్స్ తాళ్లపల్లి శేఖర్, సజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి మండల స్థాయి పోటీలు...



**తరంగాలు/ నూగూరు వెంకటాపురం :-**
జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటాపురం విద్యార్థులు తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో ప్రథమ స్థానం సాధించి ఈ నెల 28న ములుగులో నిర్వహించబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగం నుంచి ఏ హెచ్ ఎస్ బాలురు లక్ష్మీనగరం పాఠశాల ఎంపిక అయింది. ఎంపికైన విద్యార్థులకు వెంకటాపురం మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ, నవంబరు 21(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామంలో బెజ్జనబోయిన బాలమల్లయ్య ముదిరాజ్ అధ్యక్షతన ఆలేరు ముదిరాజ్ మహాసభ ఇంఛార్చ్ చామకూర నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బెజ్జనబోయిన బాలయ్య, మారయ్య, వెంకటేష్ ఎద్దు శంకరయ్య,బెజ్జనబోయిన నర్సింహ్మా, సురేష్,దిలీప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన షోరూంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ నవంబరు 21 (తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో స్మార్ట్ రైడ్ ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన షోరూంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి షో రూమ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య షోరూమ్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ



**కేసముద్రం, నవంబర్ 21, (తరంగాలు)**
గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కేసముద్రం మండలంలో 2024 -25 సంవత్సరమునకుగాను అన్ని గ్రామ మరియు సొసైటీ పరిధిలో గల 36 చెరువులకు గాను 6,66,900 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల ఎంపీడీవో ఉదయశ్రీ,ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్య,ఎంపీ ఓ వరప్రసాద్,ఏవో వెంకన్న మరియు జిల్లా మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాజు, అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ వేణు,సంఘం నాయకులు లింగాల పిచ్చయ్య, అశోక్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ నవంబర్ 21( తరంగాలు):**
మండలంలోని శంకర్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ బిక్షపతి నాయక్ తండ్రి బిక్య నాయక్ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్టేషన్గన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరిండెంట్ కు ఫిర్యాదు

-పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్:**
ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల రెండు వైన్ షాపులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఎక్సైజ్ సూపర్డెంట్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం-సూర్యాపేట రాష్ట్రీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రెండు వైన్ షాపులు నిర్వహిస్తూ అనధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించిన మందుబాబులు రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళుతుండగా అల్లరి పెడుతున్నట్లు ఎక్సైజ్ వారి దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే ఉదయం బడికి,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురైతుయన్నారు.రహదారి పక్కనే వైన్ షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. ప్రధానంగా మందుబాబులు వాహనాలు రోడ్డు సగభాగంలో పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు. ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.వారితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు కొక్కు.రాజు,శేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్మాణ దశలో, పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీశారు.అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిఈ శిరీష, ఏఈలు కళ్యాణ్, తిరుపతి ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.






# ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్స్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది 'ది లయన్ కింగ్'. ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్‌గా వస్తోంది 'ముఫాసా: ది లయన్ కింగ్'. ఇక ఈ మూవీ తెలుగు వర్షెన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఓవర్ అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మహేశ్ తాజాగా ఎక్స్‌లో 'హకునా.. మటాటా' అంటూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మరో నెల రోజుల్లో ఈ మూవీ రిలీజ్ కాబోతోందని.. ముఫాసాను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రాసుకొచ్చారు. ఈ మేరకు ట్రైలర్‌ను ఈ ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం మహేశ్ ట్వీట్ వైరల్‌గా మారింది.



# చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్సలలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాన ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన మీనాక్షి చౌదరి

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది. మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్-అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.





# హాట్ టాపిక్‌గా తమన్నా వెడ్డింగ్.. అప్పుడే ఇంటి వేటలో మిల్కీ బ్యూటీ..!

సినీ ఇండస్ట్రీలో సెలబ్రిటీల వెడ్డింగ్ వార్తలు కొత్తేమి కాదు. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌తోపాటు వివిధ సినీ పరిశ్రమలలో తరచూ ఎవరో ఒక హీరోహీరోయిన్‌కు సంబంధించి వెడ్డింగ్ బెల్స్ వార్తలు హల్ చల్ చేస్తూనే ఉంటాయి. తాజాగా మిల్కీ బ్యూటీ తమన్నా కు సంబంధించిన వెడ్డింగ్ న్యూస్ ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. ఈ భామ కోస్టార్ విజయ్ వర్మ తో రిలేషన్‌షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని కెమెరాల ముందు ప్రత్యక్షమవుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారు. తాజాగా ఈ ఇద్దరు పెళ్లి పీటలెక్కేందుకు రెడీ అవుతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తమన్నా-విజయ్ 2025లో వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టబోతున్నారని.. ఈ నేపథ్యంలో వెడ్డింగ్ తర్వాత ఉండేందుకు ఖరీదైన అపార్ట్‌మెంట్‌ను కొనే పనిలో ఉన్నారని బీటౌన్ సర్కిల్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఈ వార్తలపై తమన్నా నుంచి కానీ, విజయ్ వర్మ నుంచి కానీ ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. తమన్నా ప్రస్తుతం తెలుగులో ఓదెల 2 చిత్రంలో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. మరోవైపు హిందీలో నటిస్తోంది. విజయ్ వర్మ సూర్య 43లో కీలక పాత్రలో నటిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**